www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 27 జూలై 2023
5
ఏలూరు

5న జెడ్‌పి సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - ఏలూరు

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ స్థాయీ సంఘ సమావేశాలు, జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జెడ్‌పి ఛైర్‌పర్సన్ అధ్యక్షతన ఆగస్టు ఐదో తేదీ ఉదయం 10 గంటల నుండి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జెడ్‌పి సిఇఒ కె.రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జెడ్‌పి ఒకటి నుండి ఏడో స్థాయీ సంఘ సమావేశాలు ఐదో తేదీ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహిస్తామని, అనంతరం మధ్యాహ్నం రెండు గంటల నుండి సర్వసభ్య సమావేశం నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు. సమావేశాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షిస్తామని, సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా సమావేశాలకు హాజరు కావాలని ఆయన కోరారు.

జోరు వర్షం.. స్తంభించిన జనజీవనం..!

- జిల్లాలో 78.4 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదు
- భద్రాచలం వద్ద 45 అడుగులకు చేరిన నీటిమట్టం - మొదటి ప్రమాద హెచ్చరిక జారీ
- పోలవరం ఎగువ కాపర్ డ్యామ్ వద్ద 32.800 మీటర్లకు చేరిన నీటిమట్టం
- నాగిరెడ్డిగూడెం, ఎర్రకాలువ జలాశయాలకు పెద్దఎత్తున వరద నీరు
- ఏజెన్సీలో పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు
- కుక్కునూరు, వేలేరుపాడు మండలాల ప్రజల గుండెల్లో గుబులు

బుట్టాయగూడెం మండలంలో ఉధృతంగా ప్రవహిస్తున్న కన్నాపురం తూర్పువాగు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

జిల్లాలో బుధవారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకూ ఎడతెరిపిలేకుండా వర్షం కురవడంతో ఏజెన్సీ ప్రాంతంలో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. కుండపోత వర్షంతో జనజీవనం ఎక్కడికక్కడే స్తంభించిపోయింది. ఉదయం నుంచి వర్షానికి ఇంటి నుంచి బయటికి వెళ్లే పరిస్థితి నెలకొంది. బుధవారం ఉదయానికి ఏలూరు జిల్లాలో సగటు వర్షపాతం 78.4 మిల్లీమీటర్లుగా నమోదైంది. ముసునూరు, ముదినేపల్లి, నూజివీడు, లింగపాలెం మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదైంది. ఎడతెరిపి లేని వర్షంతో ఏజెన్సీలో పరిస్థితి అస్తవ్యస్తంగా మారింది. కుక్కునూరు, వేలేరుపాడు, బుట్టాయగూడెం వంటి మండలాల్లో వాగులు పొంగిపొర్లుతున్నాయి. దీంతో రాకపోకలు స్తంభించాయి. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని ఎద్దువాగు, గుండేటి వాగు పొంగడంతో పలుచోట్ల కాజ్‌వేలపై నీరు చేరి రెండు మండలాల్లోనూ దాదాపు 46 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. బుట్టాయగూడెం మండలంలోని కన్నాపురం నుంచి ఐటిడిఎకు వెళ్లేరోడ్డుపై వరదనీరు చేరడంతో జనం రాకపోకలు నిలిచిపోయాయి. జిల్లాలో, ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలకు గోదావరికి వరద ఉధృతి పెరుగుతోంది. బుధవారం సాయంత్రానికి భద్రాచలం వద్ద నీటిమట్టం 45 అడుగులకు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. గురువారం ఉదయానికి వరదనీరు 50 అడుగులకు చేరనున్నట్లు అంచనా వేస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు ఎగువ కాపర్ డ్యామ్ వద్ద 32.800 మీటర్లకు నీటిమట్టం చేరింది. వరద ఉధృతి మరింత పెరిగే ప్రమాదం ఉన్నట్లు చెబుతున్నారు. ఏజెన్సీలో కురుస్తున్న వర్షాలకు చింతలపూడిలో నాగిరెడ్డిగూడెం ప్రాజెక్టుకు పెద్దఎత్తున వరద నీరు చేరుతోంది. ప్రస్తుతం నాగిరెడ్డిగూడెం జలాశయానికి రెండు వేల క్యూసెక్కులు ఇన్‌ఫ్లో ఉండగా 25 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జంగారెడ్డిగూడెం వద్ద ఎర్రకాలువ జలాశయానికి నాలుగు వేల క్యూసెక్కుల నీరు వచ్చిపడుతోంది. ఎడతెరిపిలేకుండా వర్షం కురవడంతో జిల్లాలో అత్యధికంగా ప్రయివేటు స్కూళ్లకు సెలవు ప్రకటించారు.

పోలవరం నిర్వాసితుల్లో ఆందోళన

గోదావరి వరద తగ్గినట్టే తగ్గి మళ్లీ విజృంభిస్తుండటంతో కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని పోలవరం నిర్వాసిత గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే రేపాకగొమ్ము, గొమ్ముగూడెం గ్రామస్తులను పునరావాస కాలనీలకు తరలించారు. గురువారానికి వరద ఉధృతి పెరిగితే మరికొన్ని గ్రామాలను ఖాళీ చేయించే అవకాశం ఉంది. ప్రస్తుతం భద్రాచలం వద్ద వరద ఉధృతి ఎక్కువగా ఉండటంతో 2022 తరహాలో వరదలు వచ్చే ప్రమాదం ఉన్నట్లు భావిస్తున్నారు. దీంతో రెండు మండలాల్లోని 107 గ్రామాల ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. వరద ఉధృతి పెరుగుతుండటంతో అధికారులు ముందస్తు చర్యలకు సన్నద్ధమయ్యారు.

ఖరీఫ్ నాట్లకు ఆటంకం

ఎడతెరిపిలేని వర్షంతో ఖరీఫ్ నాట్లకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. వర్షాలకు పొలాల్లో నీరు పెరుగుతుండటంతో నాట్లు వేసేందుకు ఇబ్బందులు నెలకొంటున్నాయి. దీంతో బుధవారం రైతులు నాట్లు నాటని పరిస్థితి ఉంది. ముఖ్యంగా డెల్టాలో ఇంకా పెద్దఎత్తున వరినాట్లు వేయాల్సి ఉంది. వర్షంతో నాట్లు మరింత ఆలస్యమయ్యే పరిస్థితి నెలకొంది.

కుండపోత

బుట్టాయగూడెం మండలంలో..

పోలవరం: వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని కొండవాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వింజరం-గుంజవరం కాలువ కల్వర్టు, జిల్లెళ్లగూడెం కల్వర్టు మీదుగా పొంగి ప్రవహిస్తున్నాయి. గుంజవరం కాలువలోకి అకస్మాత్తుగా వర్షపు నీరు వచ్చి ఇళ్ల చుట్టూ చేరింది. దీంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. కల్వర్టుకు చెట్లు, వెదురుపొదలు, చెత్త అడ్డుపడి కాలువ కల్వర్టు పైనుండి ప్రవహిస్తూ రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రగడపల్లి సర్పంచి కలుం బాపిరాజు చొరవతో యుద్ధ ప్రాతిపదికన ట్రాక్టర్‌ను తీసుకువచ్చి పోలవరం ఎస్ఐ పవన్‌కుమార్ తన సిబ్బందితో, గ్రామస్తుల సహాయంతో కల్వర్టులో నీటి ప్రవాహానికి అడ్డుపడిన చెత్తను తొలగించారు. కొవ్వాడ కాలువకు పట్టిసీమలో గండిపడటంతో రైతులు యుద్ధప్రాతిపదికన పూడ్చివేశారు. తహశీల్దార్ బి.సుమతి, పోలవరం ఎంపిపి సుంకర వెంకటరెడ్డి, ఎస్ఐ పవన్ కుమార్‌వ గండిపడిన ప్రాంతానికి చేరుకుని రక్షణ చర్యలు పర్యవేక్షించారు. కొవ్వాడ కాలువ జలాలు పట్టిసీమ అవుట్ ఫాల్ స్లూయిస్ నుండి ఉధృతంగా గోదావరిలోకి ప్రవహిస్తున్నాయి. దీంతో అధికారులు పట్టిసీమ అవుట్ ఫాల్‌స్లూయిస్ గేట్లను పూర్తిగా ఎత్తివేశారు.

జీలుగుమిల్లి : మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రహదారులన్నీ జలమయమయ్యాయి. పలుచోట్ల వాగులు పొంగిపొర్లుతున్నాయి. జీలుగుమిల్లి - బుట్టయగూడెం రహదారిపై ఉన్న అశ్వారావుపేట వాగు ఉధృతికి పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. నారుమడుల్లోకి భారీగా నీరు వచ్చి చేరడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

టి.నరసాపురం : మండలంలో కురిసిన భారీ వర్షాలకు వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. మండలంలోని మక్కినవారిగూడెం దుర్గమ్మ గుడి వద్ద జలవాగు, గంగినీడుపాలెం వద్ద ముగ్గురాళ్ల వాగుల ఉధృతికి వంతెనపై నుండి వర్షపు నీరు ప్రవహిస్తుండటంతో టి.నరసాపురం - మక్కినవారిగూడెం, బండివారిగూడెం - మక్కినవారిగూడెం తదితర గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రమాదాలను నివారించడానికి ఎస్ఐ కె.సతీష్ కుమార్ ఆధ్వర్యంలో వాగుల వద్ద రోడ్లకు అడ్డుగా దుంగలు వేసి వాహనాలను వెళ్లకుండా చర్యలు చేపట్టారు. వాహనదారులు, ప్రయాణికులు జాగ్రత్తగా రాకపోకలు సాగించాలని సూచించారు.

ముదినేపల్లి : మండలంలో నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రధాన రహదారులతో పాటు, అంతర్గత రోడ్లపై వర్షపు నీరు భారీగా చేరింది. దీంతో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు తీవ్ర అవస్థలు పడ్డారు. ముదినేపల్లిలో దాదాపు అన్నీ రోడ్లు జలమయం కావడంతో సర్పంచి నిమ్మగడ్డ కైకమ్మ స్పందించి యుద్ద ప్రాదిపదికన జెసిబితో గ్రామంలోని డ్రెయిన్లల్లో పూడిక తీత పనులు చేపట్టి, వర్షపు నీరు రోడ్లపై, ఇళ్ల ముందు నిల్వ లేకుండా పారుదలకు తగిన చర్యలు తీసుకున్నారు. గత రెండు రోజులుగా రెండు జెసిబిలతో ప్రధాన రహదారి వెంబడి ఉన్న డ్రెయిన్లు, అంతర్గ రోడ్ల వెంబడి ఉన్న డ్రెయిన్లల్లో పేరుకుపోయిన చెత్త, నీటి పారుదలకు అటంకంగా ఉన్న అడ్డంకులను తొలగించే పనులు ముమ్మరంగా చేస్తున్నారు. స్థానిక గురజ రోడ్డు, పోలీస్‌స్టేషన్ రోడ్డు, అంబేద్కర్ కాలనీ తదితర పల్లపుప్రాంతాల్లో రోడ్లపై నిలిచి ఉన్న వర్షపు నీరు బయటకు పారుదల చేసేందుకు తగిన చర్యలు చేపట్టారు. ఈ పనులను సర్పంచి కైకమ్మ, పంచాయతీ కార్యదర్శి టివి.సారధి దగ్గర ఉండి పర్యవేక్షిస్తు న్నారు. యుద్ద ప్రాదిపదికన వర్షపు నీరు పారుదలకు చర్యలు చేపట్టిన ట్లు, ప్రజలకు రోడ్లపై నిలిచి ఉన్న వర్షపు నీటి వల్ల సమస్య లేకుండా నీటిని మళ్ళింపు చర్యలు తీసుకుంటామని కైకమ్మ తెలిపారు.

మండవల్లి : వర్షానికి మండలంలోని లోతట్టు ప్రాంతాలు, అంతర్గత రహదారులు జలమయమయ్యాయి. వర్షాభావంతో రహదారులపై జనజీవనం పూర్తిస్థాయిలో స్తంభించింది. మండవల్లి ప్రధాన సెంటర్ చెరువును తలపిస్తుంది. డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో వర్షపు నీరు, మురుగునీరు జాతీయ రహదారిపైకి చేరి దుర్వాసన వెదజల్లుతుంది. రోడ్లపైన గుంతల్లోకి వర్షపు నీరు చేరడంతో వాహనదారులు గోతులు కనిపించక అవస్థలు పడుతున్నారు. చేపలు, రొయ్యల చెరువుల్లోని నీటిమట్టం పెరగడంతో ఆక్వా రైతులు ఆందోళన చెందుతున్నారు. వాతావరణం చల్లబడడంతో రొయ్యల చెరువుల్లో ఆక్సిజన్ శాతం పడిపోయి రొయ్యలు చనిపోతాయేమోనని రొయ్యల రైతులు ఆందోళన చెందుతున్నారు.

బుట్టాయగూడెం : ఏజెన్సీలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని కొండవాగులు పొంగి ఉధృతంగా ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తున్నాయి. ఐటిడిఎ కెఆర్.పురం వెళ్లే

జీలుగుమిల్లి మండలంలో..

రహదారి మధ్యలో కన్నాపురం సమీపంలో కొండవాగు పొంగిపొర్లడంతో రాకపోకలు నిలిచిపోయాయి. విప్పలపాడులోని వాగు, వీరన్నపాలెం దగ్గరలో ఉన్న వాగు, రెడ్డి గణపవరం దగ్గరలో ఉన్న వాగులు

మండవల్లిలో..

ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పట్టెన్నపాలెం సమీపంలోని వాగు ఉధృతికి జంగారెడ్డిగూడెం మండలానికి రాకపోకలు నిలిచిపోయాయి. కాపవరం సమీపంలోని గుబ్బల మంగమ్మ ఆలయం వద్ద నుంచి ప్రవహించే వాగు ప్రమాదకరస్థాయిలో ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో కొండవాగుల ఉధృతి తగ్గేవరకూ ఆలయ దర్శనాన్ని రద్దు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.

ముసునూరు : వర్షాలకు మండలంలోని రహదారులన్నీ జలమయమయ్యాయి. పంటకాలువలు పొంగి పొర్లుతున్నాయి. బలివే గ్రామపరిధిలోని తమ్మిలేరుపై తాత్కాలిక రహదారి వంతెనకు గండిపడటంతో వంతెనపై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వలసపల్లి గ్రామ పరిధిలోని సందియపువాగు నీరు రోడ్డు పైకి రావడంతో వలసపల్లి - ముసునూరు ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. లోపూడి వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది.

ఆగిరిపల్లి : భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ ఎం.ఉదయభాస్కరరావు కోరారు. బుధవారం ఆయన రెవెన్యూ, పోలీస్ సిబ్బందితో కలిసి ఆగిరిపల్లి, నూగొండపల్లి, చిన్నాగిరిపల్లి, తోటపల్లి మధ్యలో ప్రవహించే కంపెనీవాగు ఉధృతిని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి ఎస్ఐ ఎన్.చంటిబాబు, నూగొండపల్లి విఆర్ఒ కె.రజిని పాల్గొన్నారు.

నూజివీడు రూరల్ : ఎడతెరిపిలేని వర్షాలకు నూజివీడు పట్టణంలోని ఎంఆర్ అప్పారావు కాలనీ చెరువుగా మారింది. దీంతో ఈ కాలనీ దుస్థితిపై టిడిపి నాయకులు నిరసన తెలిపారు. దీంతో జెసిబితో తాత్కాలిక డ్రెయిన్‌ను ఏర్పాటు చేసి రహదారులపై నిలిచిన నీటిని బయటకు వెళ్లేలా చేశారు. గొల్లపల్లిలోని వేంపాడు అగ్రహారంలో వర్షాల కారణంగా పొలాలకు వెళ్లే దారిలో వరద నీరు ప్రవహిస్తుంది.

చింతలపూడి : మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పంట కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. రోడ్లపైకి వర్షపు నీరు చేరి చెరువులను తలపించాయి. మండలంలోని వరి పొలాల్లోకి భారీగా నీరు చేరింది.

ఉంగుటూరు : భారీ వర్షాలకు వాగులు, కాలువలు, డ్రెయిన్లు ఉధృతంగా ప్రవహించాయి. నారాయణపురం వైఎస్ఆర్ కాలనీ, ఎస్‌సి పేట, సి-బ్లాక్, ఎ-బ్లాక్ ప్రాంతాల్లో డ్రెయిన్లలోకి వరద నీరు చేరుతోంది.

జంగారెడ్డిగూడెం : మండలంలోని పట్టెన్నపాలెం వద్ద జల్లేరువాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎగువ ఏజెన్సీ ప్రాంతం నుండి వరద నీరు అధికంగా చేరడం వల్ల వాగు వేగంగా ప్రవహించడంతో బుధవారం రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జంగారెడ్డిగూడెం డిఎస్‌పి ధనుంజయుడు సిబ్బందితో వాగు ప్రవహించే ప్రాంతాలను పరిశీలించారు.

పోలవరం వద్ద గోదావరి ఉధృతి

పోటెత్తిన గోదావరి

భయం గుప్పిట్లో ముంపు మండలాలు

ప్రజాశక్తి - కుక్కునూరు

కుక్కునూరు మండలంలోని గుండేటివాగు కాజ్‌వేపైకి చేరిన వరద నీరు

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు, ఎగువ ప్రాంతాల్లోని ప్రాజెక్టులకు భారీగా చేరిన వరద నీటిని గేట్లు ఎత్తి దిగువకు వదలడం, ఏజెన్సీ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగి ప్రవహించడంతో శబరి నదికి 31 అడుగుల మేర వరద చేరి ఉధృతంగా ప్రవహిస్తుండటంతో గోదావరికి భారీగా వరద పోటెత్తుతుంది. భద్రాచలంలో మంగళవారం 39 అడుగులుండగా బుధవారానికి 45 అడుగులకు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ఓ వైపు వరద ఉధృతంగా పెరుగుతుండటం మరో

పట్టిసీమ అవుట్‌ఫాల్ నుంచి గోదావరిలోకి ప్రవహిస్తున్న నీరు

వైపు ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో బయటకు వచ్చే పరిస్థితి లేక ముంపు మండలాల ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఇప్పటికే తొమ్మిది రోజులుగా కుకునూరు-దాచారం మధ్య గల గుండేటి వాగుకాజ్‌వే ముంపునకు గురికావడంతో 14 గిరిజన గ్రామాలకు రాకపోకలు నిలిచి ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. వరద పెరగడంతో వింజరం-ముత్యాలంపాడు మధ్య గల పాలవాగు కాజ్‌వేపైకి వరద నీరు చేరింది. దీంతో వింజరం, ముత్యాలంపాడు, కౌండిన్యముక్తి వంటి మూడు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కాగా మండలంలోని గొమ్ముగూడెం గ్రామంలోని 253 కుటుంబాలను వరద భయంతో ముందస్తుగానే మండలంలోని రావికుంట పునరావాస కేంద్రానికి తరలించారు. వరద ఉధృతి పెరుగుతుందని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు చెబుతుండటంతో ముంపు మండలాల ప్రజల్లో తీవ్ర అలజడి నెలకొంది. వరద పెరిగితే సీతారామనగరం, వేలేరు, చీరవల్లి, వింజరం మధ్య ప్రధాన రహదారులపైకి వరద నీరు చేరితే భద్రాచలానికి రాకపోకలు నిలిచిపోతాయి. కౌండిన్యముక్తి, ఎల్లప్పగూడెం, బెస్తగూడెం, కుక్కునూరు 'ఎ' బ్లాక్ గ్రామాలకు ముంపు ప్రమాదం ఉంది.

పోలవరం : పోలవరం ప్రాజెక్టు వద్ద గోదావరి నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతోంది. ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు సీలేరు, ఇంద్రావతి, శబరి ఉపనదులు, పోలవరం ప్రాజెక్టు ఎగువన కొండవాగులు గోదావరిలో కలుస్తుండటంతో వరద క్రమక్రమంగా పెరుగుతోంది. పోలవరం ప్రాజెక్టు నుండి 8,50,589 క్యూసెక్కుల వరద జలాలను దిగువకు విడుదల చేసినట్లు ఇఇ పి.వెంకటరమణ తెలిపారు. పోలవరం ప్రాజెక్టు స్పిల్ వే ఎగువన 31.940 మీటర్ల నీటిమట్టం, దిగువన 23.570 మీటర్లు, ఎగువ కాపర్‌డ్యామ్ వద్ద 32.660 మీటర్లు, దిగువ కాపర్‌డ్యామ్ వద్ద 23.000 మీటర్ల నీటిమట్టం నమోదైంది. పోలవరంలో గోదావరి నీటిమట్టం 22.467 మీటర్ల వద్ద నిలకడగా ఉంది.

విద్యుత్ సిబ్బందిని అప్రమత్తం చేశాం : ట్రాన్స్‌కో ఎస్ఇ

ఏలూరు: ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలు, గోదావరి వరద నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులను, సిబ్బందిని విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ పి.సాల్మన్‌రాజు అప్రమత్తం చేశారు. ఎలాంటి విపత్తు పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు. తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఆదేశాల మేరకు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ఏలూరులోని జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో 9440902926 నెంబర్‌తో, జంగారెడ్డిగూడెం డివిజన్ ఆఫీసులో 9491030713 నెంబర్‌తో 24 గంటలపాటు మూడు షిఫ్టుల్లో పనిచేసే విధంగా కంట్రోల్ రూములను ఏర్పాటు చేశామన్నారు. వర్షాల కారణంగా తెగిపడిన విద్యుత్ వైర్లను, స్తంభాలను ప్రజలు తాకొద్దని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ అంతరాయం తలెత్తితే టోల్ ఫ్రీ నంబరు 1912కు గానీ, కంట్రోల్ రూమ్ నెంబర్ 9440902926కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు.

ముంపు మండలాల్లో విద్యాసంస్థలకు సెలవులు

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లాలో కురుస్తున్న అధిక వర్షాలకు కుక్కునూరు, వేలేరుపాడు, పోలవరం, బుట్టాయగూడెం మండలాల్లోని విద్యాసంస్థలకు గురు, శుక్రవారాల్లో సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ప్రకటనలో తెలిపారు. వర్షాలతో గోదావరి నదికి వరద ఉధృతి పెరుగుతున్న కారణంగా వరద ప్రభావం ఎక్కువగా ఉండే కుక్కునూరు, వేలేరుపాడు, పోలవరం, బుట్టాయగూడెం మండలాల్లోని పాఠశాలలు, ఇంటర్ కళాశాలలకు సెలవు ప్రకటిస్తున్నామన్నారు. శనివారం, ఆదివారం రెండు రోజుల్లో కూడా సెలవు రోజులు కావడంతో ప్రభుత్వ హాస్టళ్లలోని విద్యార్థులను ఇళ్లకు పంపొద్దని, అత్యవసర పరిస్థితుల్లో వెళ్లే వారిని మాత్రం అనుమతిస్తూ విద్యార్థులను విడివిడిగా పంపకుండా, బృందాలుగా పంపించాలని, ఒకొక్క బృందానికి ఆ పాఠశాల ఉపాధ్యాయులకు బాధ్యత అప్పగించి, విద్యార్థులను ఇంటివద్ద క్షేమంగా చేర్చేలా చర్యలు తీసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఎర్రకాలువ జలాశయానికి 4600 క్యూసెక్కుల వరదనీరు

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

మండలంలోని కొంగువారిగూడెం కరాటం కృష్ణమూర్తి ఎర్రకాలువ జలాశయానికి వరద నీరు అధికంగా వచ్చి చేరుతుందని జలవనరుల శాఖ ఎఇ సిహెచ్.భాస్కరరావు తెలిపారు. బుధవారం గంటకు 4602 క్యూసెక్కుల వరద నీరు జలాశయంలో వచ్చి చేరుతోందని తెలిపారు. జలాశయం నీటిమట్టం 83.50 మీటర్లు కాగా ప్రస్తుతం 80.00 మీటర్లకు వరద నీరు చేరుకుందన్నారు. విస్తారంగా కురుస్తున్న వర్షాల వల్ల గురువారం ఉదయానికి అధికంగా వరద నీరు వచ్చి చేరితే జలాశయం గేట్లు ఎత్తివేసే అవకాశం ఉందని తెలిపారు.

బిజెపి స్వార్థం వల్లే మణిపూర్‌లో అరాచకాలు

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

మణిపూర్‌లో అరాచకాలను అడ్డుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి డిమాండ్ చేశారు. దిబ్బగూడెంలో పార్టీ అధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ మణిపూర్‌లో హింసాత్మక ఘటనలు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయన్నారు. ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలని, అక్కడి ప్రజలకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు, శిరిబత్తుల సీతారామయ్య, కొండలరావు, అప్పారావు దావీదు, బాబూరావు పాల్గొన్నారు.

ఏలూరు అర్బన్ : మణిపూర్‌లో అకృత్యాలను అరికట్టాలని, అక్కడ శాంతియుత వాతావరణం నెలకొల్పాలని ఏలూరు మార్కెట్ యార్డ్ హమాలీ వర్కర్స్ యూనియన్, నిమ్మకాయల మోత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ వద్ద వివి.నగర్‌లో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తరతరాలుగా కలిసిమెలిసి జీవిస్తున్న మైతేయి, కుకీ, నాగాల మధ్య మత చిచ్చు రగిలించి, రాజకీయ లబ్ధి పొందాలని బిజెపి సర్కార్ ప్రయత్నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ హమాలీ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి అప్పలనాయుడు, ఐఎఫ్‌టియు జిల్లా ప్రధానకార్యదర్శి బద్దా వెంకట్రావు, నగర ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు, యార్డ్ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు రమణ, కోరాడ అప్పారావు పాల్గొన్నారు.

విఆర్‌ఎలకు అండగా ఉంటాం

ఏలూరు టౌన్: విఆర్‌ఎలకు అండగా ఉంటామని జిల్లా జెఎసి ఛైర్మన్ కె.రమేష్ తెలిపారు. విఆర్‌ఎల నూతన కమిటీ ఎన్నిక మంగళవారం ఏలూరులో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథులుగా రమేష్ కుమార్, జిల్లా రెవెన్యూ సెక్రటరీ ఎ.ప్రమోద్‌కుమార్, విఆర్‌ఎల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికపాటి బ్రహ్మయ్య పాల్గొన్నారు. అనంతరం విఆర్‌ఎల సంఘం జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. జిల్లా అధ్యక్షులుగా బండి నాగ వెంకట లక్ష్మి నారాయణ, ఉపాధ్యక్షులుగా చిమట సుహాసిని, జనరల్ సెక్రటరీగా కొప్పర్తి గిరిబాబు, జాయింట్ సెక్రటరీగా పోలిమెట్ల రామాంజనేయులు, జిల్లా ట్రెజరీగా రాయపాటి సుదారాణి, కార్యవర్గ సభ్యులుగా కొమ్మ రాఘవ, వేమూరి దావీదురాజు, కాకర్లమూడి వెంకటేశ్వరరావు, పోలిమెట్ల మహేష్‌బాబు, బీర అరుణతేజ, గోనె కాంతయ్య ఎన్నికయ్యారు. సమావేశంలో జిల్లాలోని విఆర్‌ఎలు పాల్గొన్నారు.

కళాకారులపై యర్రబెల్లి వ్యాఖ్యలు దారుణం

ఏలూరు: తెలంగాణ పంచాయతీ శాఖ మంత్రి యర్రబెల్లి దయాకర్‌రావు తెలంగాణ టిపిసిసి ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డిని విమర్శిస్తూ గోడల మీద రాతలు రాసుకునేవాడు కోటీశ్వరుడు ఎలా అయ్యాడని విమర్శించడం వాల్ పెయింటింగ్ కళను తక్కువ చేసి మాట్లాడటమేనని, దీంతో ఆ కళాకారులు తీవ్ర మనస్తాపానికి గురయ్యారని ఉమ్మడి పశ్చిమ ఆర్టిస్ట్స్, పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పర్వతం నాగబాబు అన్నారు. ఈ సమాజంలో సెటిల్‌మెంట్లు చేసేవాళ్లు, రౌడీలు, గూండాలు ఎన్నో తప్పుడు పనులు చేసి కోట్లాది రూపాయలు సంపాధించుకుని ఎన్నో రాజకీయ పదవులను అనుభవిస్తున్న ప్రస్తుత రోజులో ఒక కళాకారుడు రాజకీయాల్లో గానీ సంపదలో గాని పైకి రావడం తప్పు ఎలా అవుతుందని, రాజకీయంగా వారు ఎన్ని ఆరోపణలు అయినా చేసుకోవచ్చు కానీ తమ కళాకారుల వృత్తిని ఉదహరించడం దయాకర్‌రావుకు తగదన్నారు.

పారదర్శకంగా ఓటర్ల జాబితా : కలెక్టర్

ప్రజాశక్తి - ఏలూరు



జిల్లాలో ఈ నెల 21 నుండి ప్రారంభమైన ఓటర్ల జాబితా పరిశీలన పారదర్శకంగా, జవాబుదారీ తనంతో ఇంటింటా సర్వే కొనసాగుతుందని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చెప్పారు. స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో బుధవారం ఓటర్ల జాబితా పరిశీలనపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా పరిశీలనలో ఎలాంటి సమస్యలు వచ్చినా వాటిని తప్పక పరిష్కరిస్తామన్నారు. ఈ ప్రక్రియను వేగవంతం చేసే దిశగా నియోజకవర్గాల వారీగా ఓటరు నమోదు, చేర్పులు, మార్పులకు సంబంధించి ఫారం-6,7,8 రోజువారీ నివేదికలను తీసుకుని సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిస్తామన్నారు. ఓటరు జాబితా పరిశీలనలో భాగంగా బిఎల్‌ఒలు ఇంటింటికీ వెళ్లి జాబితా ప్రకారం అన్ని సక్రమంగా ఉన్నాయా, చనిపోయినవారి, వలసవెళ్లిన వారి పేర్లను గుర్తించడంతోపాటు కొత్తగా ఓటు హక్కుకోసం దరఖాస్తు చేసుకున్న వివరాలను పక్కాగా చేయాలన్నారు. ఒకే డోర్ నెంబరులో ఎక్కువ ఓటర్లు ఉన్న విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఒక డోర్ నెంబరులో శాశ్వతంగా ఓటరు వేరే ప్రాంతానికి వెళ్లిన పక్షంలో సంబంధిత నోటీసు జారీ చేయాలని, ఎవరూ లేనిపక్షంలో గోడకు అంటించాలని, ఆ సమయంలో వారు స్పందించకపోతే పక్కనున్న ఇంటివారితో సాక్ష్యం తీసుకుని ఆ ఓటరు పేరును తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మంగళవారం నియోజకవర్గస్థాయిలో ఇఆర్‌ఒల సమావేశం నిర్వహించాలన్నారు. ఇదేవిధంగా ప్రతీ బుధవారం జిల్లాస్థాయిలో నిర్వహిస్తామన్నారు. ఓటరు శాశ్వతంగా వేరే ప్రాంతానికి వెళ్లినా ప్రస్తుత చిరునామాలో ఉన్న ఓటును తొలగించి వారు నివశిస్తున్న ప్రాంతంలో కొత్తగా ఓటుహక్కును పొందొచ్చున్నారు. ఈ విషయంపై సంబంధిత ఓటర్లకు రాజకీయ పార్టీల ప్రతినిధులు అవగాహన కల్పించాలన్నారు. ఇంటింటా సర్వే ప్రక్రియను పకడ్బందీగా నూరుశాతం పూర్తి చేయడంలో రాజకీయ పక్షాలు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌ఒ ఎవిఎన్‌ఎస్.మూర్తి, ఎస్.భరత్‌రావు(బిఎస్‌పి), బొద్దాని శ్రీనివాస్(వైసిపి), ఎస్.అత్యుత్‌బాబు(టిడిపి), సిహెచ్.సురేష్‌బాబు(ఆమ్ ఆద్మీపార్టీ) పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

మృతుని కుటుంబానికి రూ.10వేలు

ప్రజాశక్తి - టి.నరసాపురం

ఇందిరా కాలనీకి చెందిన దొంతా నాగేశ్వరరావు విద్యుత్ ప్రమాదంలో మృతి చెందగా అతనికి మంజూరైన ప్రభుత్వ బీమా రూ.5 లక్షలకు ముందుగా రూ.10వేలు బాధిత కుటుంబానికి బుధవారం మండల వైసిపి నాయకులు దేవరపల్లి సీతారాం ప్రసాద్, యూత్ అధ్యక్షులు కన్నం సర్వేశ్వరావులు అందజేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని రకాల సౌకర్యాలు అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జెసిబి శ్రీను పాల్గొన్నారు.

బాధితులకు నగదు అందిస్తున్న వైసిపి నాయకులు..

వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - చింతలపూడి

అధిక వర్షాల వల్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని చింతలపూడి సిఐ మల్లేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వర్షాలకు తడిసిన విద్యుత్ స్థంబాలు, విద్యుత్ లైన్‌కు తగులుతున్న చెట్లను ముట్టుకోవద్దని అన్నారు. గాలి దుమారం, వర్షం వచ్చినపుడు చెట్ల కింద నిలువ రాదని, తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోరాదని, సర్వీస్ వైర్ ఏమైన డ్యామేజ్ అయినచో సంబంధించిన అధికారి దృష్టికి తీసుకెళ్లాలన్నారు. చిన్న పిల్లలను చెరువుల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.

గొడుగును ఆవిష్కరిస్తున్న చంద్రబాబు

టిడిపి గొడుగుల ఆవిష్కరణ

ప్రజాశక్తి - ముసునూరు

టిడిపి రాష్ట్ర కార్యాలయంలో జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు చేతుల మీదగా టిడిపి గొడుగులు ఆవిష్కరించడం చాలా ఆనందంగా ఉందని ముసునూరు మండల టిడిపి నాయకులు, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ గద్దె రఘుబాబు అన్నారు. బుధవారం అమరావతిలోని రాష్ట్ర కార్యాలయంలో ముసునూరు మండలంలోని టిడిపి గొడుగులు తెలుగు యువత నాయకులు గద్దె రఘుబాబు, గోగినేని మధు, తుమ్మల ఆది, దేవుని కిషోర్, మెదరమెట్ల సురేంద్ర, బొట్టు సుమన్‌ల ఆధ్వర్యంలో గొడుగులు ఆవిష్కరించారు.

నేరాలు - ఘోరాలు

దాడి ఘటనలో ఆరుగురిపై కేసు

టి.నరసాపురం: తండ్రి, కొడుకులపై దాడి చేసి గాయపరచిన ఘటనలో ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె.సతీష్‌కుమార్ బుధవారం విలేకరులకు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గుడ్లపల్లి గ్రామానికి చెందిన బొంతు సత్యనారాయణ స్థలములోకి ఈనెల 23 ఉదయం అదే గ్రామానికి చెందిన కోయ సురేష్, మరో ఐదుగురు వ్యక్తులు అక్రమంగా ప్రవేశించి స్థంబాలు పాతుచుండగా అడగడానికి వెళ్లిన సత్యనారాయణ, అతని కుమారుడు బొంతు యుగంధర్‌లను కిందపడేసొ కర్రలతో, చేతులతో కొట్టి, చంపేస్తామని బెదిరించారు. ఫిర్యాదు ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఇద్దరిపై కేసు

టి.నరసాపురం: మహిళతో పాటు కుమారుడుపై దాడిచేసి గాయపరచిన సంఘటనలో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కె.సతీష్ కుమార్ బుధవారం విలేకరులకు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గుడ్లపల్లి గ్రామానికి చెందిన కోయ సురేష్ తల్లి కామేశ్వరికి పసుపుకుంకుమల కింద ఆమె తండ్రి ఇచ్చిన 50 సెంట్ల భూమి ఇచ్చారు. అందులో ఈనెల 23న ఉదయం సుమారు 9.30 సమయంలో చిన్న గుడిసె నిర్మించుకొనుచుండగా, అదే గ్రామానికి చెందిన బొంతు సత్యనారాయణ, బొంతు యుగంధర్‌లు స్థలంలోకి అక్రమంగా ప్రవేశించి కామేశ్వరిని కర్రలతో దాడి చేసి కొట్టినట్లు, తన తల్లిని అసభ్యకరంగా తిట్టి, జుట్టు పట్టుకొని లాగి కింద పడగొట్టినట్లు అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

వివాహిత ఆత్మహత్య

ఉంగుటూరు: రాచూరులో వివాహిత దీర్ఘకాలిక అనారోగ్యానికి తాళలేక ఆత్మహత్యకి పాల్పడిన మహిళ చికిత్స పొందుతూ బుధవారం మతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాచూరుకు చెందిన గూడా శారద(32) అనారోగ్యంతో కొంతకాలం నుంచి బాధపడుతుంది. ఈ క్రమంలో ఈనెల 24న ఇంటిలో ఉరివేసుకుంటున్న తరుణంలో కుటుంబ సభ్యులు రక్షించి ఏలూరులో ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున 3 గంటల 32 నిమిషాలకు మృతి చెందినట్లు ఆస్పత్రి వైద్యులు వెల్లడించారని చేబ్రోలు పోలీసులు పేర్కొన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు.

నాటుసారా విక్రేత అరెస్టు

చింతలపూడి: అక్రమంగా సారా అమ్ముతున్న మహిళను ఆరెస్టు చేసినట్లు చింతలపూడి ఎస్ఇబి సాయి స్వరూప్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం చింతలపూడి మండలం నాగిరెడ్డి గూడెం గ్రామంలో దాడులు జరిపి భూక్యా అరుణ అనే మహిళను అరెస్టు చేసి ఆమె వద్ద నుంచి 5 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొన్నామన్నారు. సారాయి తయారీకి ఉపయోగించే 100 లీటర్ల బెల్లపు వూటను నేరస్థలం నందు ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో చింతలపూడి సెబ్ ఇన్‌స్పెక్టర్ సుంకర సాయి స్వరూప్ ఆధ్వర్యంలో ఎస్ఐ దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రేమ విఫలమైందని..

నూజివీడు రూరల్: పట్టణానికి చెందిన వ్యక్తి ప్రేమ విఫలమై పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించాడు. బుధవారం పట్టణానికి చెందిన మహేష్(30) ప్రేమ విఫలమైందని మనస్థాపంతో పురుగుల మందు తాగినట్లు తెలిపాడు. చుట్టుపక్కల వారు గమనించి 108 ఫోన్ చేసి నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి విక్రేత అరెస్టు

ఆగిరిపల్లి: మండల పరిధిలోని చొప్పరమెట్ల సెంటర్ వద్ద వ్యక్తిని అదుపులోనికి తీసుకొని అతని వద్ద నుంచి గంజాయిని స్వాధీనం చేసుకొన్న సంఘటన బుధవారం సాయంత్రం నెలకొంది. ఆగిరిపల్లి ఎస్ఐ ఎన్.చంటిబాబు తెలిపిన వివరాల ప్రకారం చొప్పరమెట్ల గ్రామానికి చెందిన పల్లగాని కృష్ణారావు(61) అనే వ్యక్తి బీడీలు తాగే క్రమంలో గంజాయికి అలవాటుపడి, గంజాయి సేవనం, విక్రయానికి అలవాటుపడి బుధవారం తన వద్ద వున్న 1230 గ్రాముల గంజాయిని విజయవాడ రైల్వేస్టేషన్ వద్ద విక్రయించడానికి చొప్పరమెట్ల సెంటర్ వద్ద బస్సు కోసం వేచి వున్నాడు. సమాచారం మేరకు పోలీసు, రెవిన్యూ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని గంజాయి విక్రేతను అదుపులోనికి తీసుకొన్నారు. అతని వద్ద నుంచి గంజాయిని స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేశారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

గ్రీన్‌సిటీ రోడ్లు బాగు చేస్తేనే.. ఓట్లేస్తాం..!

ప్రజాశక్తి - ఏలూరు

అస్తవ్యస్తంగా ఉన్న రహదారి..

గ్రీన్ సిటీ మరీ దారుణంగా తయారై రోజుకు ఒక్కరైనా బండి మీద నుంచి అదుపుతప్పి పడిపోతున్నారని నగర అభివృద్ధి సంఘం నాయకులు ఎస్ఎన్ రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద పెద్ద గుంతలతో వాహనదారులు నానా ఇబ్బంది పడుతున్నారని, నడుచుకుంటూ వెళ్లే పరిస్థితి కూడా లేదన్నారు. ఐదు సంవత్సరాలుగా పట్టించుకున్న నాథుడే లేడని, ఈ సమస్యపై గత ఎంఎల్ఎకి, ప్రస్తుత ఎంఎల్ఎకి వినతులు ఇచ్చామని తెలిపారు. ఓట్ల పండగ వస్తేనే ప్రజలు గుర్తొస్తారని మండిపడ్డారు. ఏలూరుకు ఎంఎల్ఎ ఉన్నాడా? లేడా? అని ప్రశ్నించారు. ఆస్తి పన్ను కట్టకపోతే వడ్డీల మీద వడ్డీలు వేసి ముక్కు పిండి కార్పొరేషన్ అధికారులు వసూలు చేస్తున్నారని, కానీ ప్రజలకు సౌకర్యాలను కల్పించడంలో ఏలూరు ఎంఎల్ఎ విఫలమయ్యారన్నారు. కనీసం గ్రీన్ సిటీకి వచ్చినప్పుడు కూడా ఒకసారి ఇక్కడ రోడ్లు చూడండి అంటే టైం లేదంటూ వెళ్ళిపోయారన్నారు. ఇంకా కొద్ది రోజుల్లోనే ఎలక్షన్లు ఉన్నాయి. ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని ఎద్దేవా చేశారు.వచ్చే ఎన్నికల్లోపు కెకెఆర్ గ్రీన్ సిటీ రోడ్లు బాగు చేస్తేనే ఓట్లు వేస్తామని, లేకుంటే తమ ప్రాంతానికి రానవసరం లేదని రమేష్ తెలియజేశారు.

ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఆర్‌డిఒ..

అంగన్‌వాడీల నియామకానికి ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

ఏలూరు డివిజన్ పరిధిలోని ఏలూరు, పెదపాడు, భీమడోలు, కైకలూరు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ సిబ్బంది నియామకానికి ఏలూరు ఆర్‌డిఒ కె.పెంచల కిషోర్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో బుధవారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీల్లో 10 మంది అంగన్‌వాడీ సహాయకురాలు, 24 మినీ అంగన్‌వాడీ కార్యకర్తల నియామకానికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు 85 మంది అభ్యర్థినులు హాజరైనట్లు ఆర్‌డిఒ కె.పెంచల కిషోర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడికెఎల్, విఎల్ పద్మావతి, సిడిపిఒ ఎ.పద్మావతి, ఇంఛార్జి డిప్యూటీ డిఎంహెచ్ఒ డా.లీలాప్రసాద్ పాల్గొన్నారు.

ఎన్నికైన నూతన కమిటీ..

మెప్మా ఆర్‌పిల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - చింతలపూడి

మెప్మాఆర్‌పిలు ఎదుర్కొంటున్న సమస్యలను, ఉద్యోగపరమైన ఇబ్బందులను అధికారులు పట్టించుకునే పరిస్థితిలో లేరని, రోజురోజుకూ మెప్మాఆర్‌పిల పరిస్థితి దిగజారుతుందని ఎంఆర్‌సిపిల జిల్లా నాయకురాలు ఎస్‌కె.సుభాషిణి తెలిపారు. చింతలపూడి పట్టణ మెప్మాఆర్‌పిల జనరల్ బాడీ సమావేశం ప్రజాసంఘాల కార్యాలయం వద్ద బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాషిణి మాట్లాడుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలని తెలిపారు. అనంతరం చింతలపూడి పట్టణ మెప్మాఆర్‌పిల నూతన కమిటీ సిఐటియుకి అనుబంధంగా ఎన్నుకొన్నారు. ప్రెసిడెంట్ కోరే పార్వతి, సెక్రటరి భండారు కృష్ణవేణి, వైస్ ప్రెసిడెంట్ వి.ఝాన్సీరాణి, సహాయ కార్యదర్శి ఎర్ర మహాలక్ష్మి,ట్రెజరర్ జి.లక్ష్మీరాజ్యంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

భారీ వర్షాలతో రాకపోకలకు ఆటంకం

ప్రజాశక్తి- ఆగిరిపల్లి

భారీ వర్షాలకు తమ గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోతే పట్టించుకొనే నాధుడే కరువయ్యాడని తోటపల్లి, నూగొండపల్లి, పిన్నమరెడ్డిపల్లి, రాజవరం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు కారణంగా ఆగిరిపల్లి-నూగొండపల్లి, చిన్నాగిరిపల్లి-తోటపల్లి మధ్య వున్న కంపెనీ వాగు వర్ష ఉధృతికి పొంగి పొర్లుతుండటంతో మండల కేంద్రమైన ఆగిరిపల్లికి పలు రకాలైన పనులు మీద వచ్చే తోటపల్లి, నూగొండపల్లి, పిన్నమరెడ్డిపల్లి, రాజవరం గ్రామస్తుల బాధలు వర్ణనాతీతంగా మారాయి. వర్షాలు కురిసినప్పుడు తమ గ్రామాలకు వెళ్లడానికి దారి లేక పలు గ్రామాల మీదుగా చుట్టూ తిరిగి వెళ్లవలసి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సదరు వాగులపై వంతెన నిర్మాణాలు చేపట్టవలసినదిగా ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా 'కార్గిల్ విజయ్ దివాస్'

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

ఏలూరులో అమరవీరులకు జోహార్లు అర్పిస్తున్న విద్యార్థులు..

దెందులూరు బిఆర్అండ్‌డి స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు కార్గిల్ విజయ్ దివాస్‌ను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఇయర్ అంకిత విద్యార్థులకు కార్గిల్ గురించి చక్కగా వివరించారు. దేశాన్ని కబళించడానికి వచ్చిన శత్రువుల వెన్నులో వణుకు పుట్టేలా వీరోచితంగా పోరాడి వీర మరణం పొందిన 527 మంది అమర వీర జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ ఈ కార్గిల్ విజయ్ దివాస్ జరుపుకుంటామని తెలియజేసింది. తాడేపల్లిగూడెం దగ్గరలో ఉన్న మాధవపురం అనే గ్రామం నుంచి 24 మంది సైనికులు ఈ పోరాటంలో పాల్గొనడం మనందరం ఆనందించాల్సిన విషయమని విద్యార్థులకు తెలియజేశారు.

చింతలపూడి: అమరవీరుల త్యాగఫలాన్ని గుర్తు చేసుకుంటూ భారతీయునిగా ఉండడం గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీనివాసరావు తెలిపారు. పట్టణంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కార్గిల్ విజయ్ దినోత్సవం సందర్భంగా కళాశాలలోని ఎన్‌సిసి విభాగం తరపున అమరవీరులకు జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో భాగంగా కార్గిల్ యుద్ధం అనే అంశం మీద ఆన్‌లైన్ క్విజ్‌ను ఏర్పాటు చేశారని ఎన్‌సిసి అధికారి లెఫ్టినెంట్ జి.జీవన మౌనిక తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి క్యాడెట్లు విద్యార్థిని, విద్యార్థులు, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకోవడం తప్పా..? : టిడిపి

ప్రజాశక్తి - కుక్కునూరు

ఆపద సమయంలో అందుబాటులో ఉండి వరద బాధిత కుటుంబాలను టిడిపి ఆధ్వర్యంలో పునరావాస కేంద్రాలకు తరలించడాన్ని అధికారి పార్టీ బురద రాజకీయం చేస్తుంది. వరద బాధితులకు సాయం చేయడం తప్పా? అని టిడిపి మండల అధ్యక్షులు ములిశెట్టి.నాగు అన్నారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ వైసిపికి చెందిన కొందరు తమ పార్టీ ఆధ్వర్యంలో వరద బాధితులను ఆదుకునేందుకు మా వంతు సహకారం అందించడాన్ని తట్టుకోలేక అసూయతో తమపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇది మీ దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. గొమ్ముగూడెం గ్రామానికి చెందిన 250 కుటుంబాలను టిడిపి ఆధ్వర్యంలో సొంత ఖర్చుతో ట్రాక్టర్ల ద్వారా పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. గొమ్ముగూడెం ప్రజలు వరద ఇబ్బందులో ఉంటే స్పందించి మావంతు సహకారం అందించామని నాగు చెప్పారు. నిజానిజాలను బాధితులను అడిగి తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ, కుక్కునూరు ఉపసర్పంచి పిచ్చుక రాజు, టిడిపి మండల ఉపాధ్యక్షులు మధుర వెంకటరమణ, గొమ్ముగూడెం సర్పంచి మెడకు చంద్రయ్య, కంటిపల్లి రామకృష్ణ, ఐటిడిపి మండల అధ్యక్షులు కుక్కునూరు మురళి మోహన్, యువజన సంఘం మండల అధ్యక్షులు అంగిరేకుల బాలాజీ, పొదిలి వీరబాబు, ప్రసాద్ పాల్గొన్నారు.

ఎన్‌జిఒ నేతలను సన్మానించిన ఎఎన్‌ఎంలు

ఎన్‌జిఒలను సన్మానిస్తున్న ఎఎన్‌ఎంలు..

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

తమకు రావాల్సిన వార్షిక ఇంక్రిమెంట్ వచ్చేలా కృషి చేసిన పశ్చిమగోదావరి జిల్లా ఎపిఎన్‌జిఒ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు చోడగిరి శ్రీనివాస్, నెరుసు రామారావులను గ్రామ వార్డు సచివాలయ ఎఎన్‌ఎంలు బుధవారం ఘనంగా సన్మానించారు. వివరాల్లోకి వెళితే గ్రామ, వార్డ్ సచివాలయాలలో పనిచేస్తున్న ఎఎన్‌ఎంలకు వారి ప్రొబేషన్ పూర్తి చేసుకున్న సందర్భంగా రావాల్సిన మొదటి వార్షిక ఇంక్రిమెంట్ విడుదలకు ఉత్తర్వులు జారీ చేయాలని ఇటీవల ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిను కలిసి ఎపిఎన్‌జిఒ సంఘం పక్షాన వినతిని అందజేశారు. ఎఎన్‌ఎంలకు వార్షిక ఇంక్రిమెంట్‌ను ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఇరిగేషన్ గెస్ట్‌హౌస్‌లో ఎఎన్‌ఎంలు వారిని సన్మానించడం జరిగింది. చోటగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగులకు ఏ కష్టం వచ్చినా తమ సంఘం అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పి.శ్రీనివాస్, తాలూకా సహ అధ్యక్షుడు జి.రవి కుమార్, సంయుక్త కార్యదర్శి కెవి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యుత్ శాఖకు రూ.5 లక్షల నష్టం

ప్రజాశక్తి - ముదినేపల్లి

నేలపై కూలిన విద్యుత్ స్థంభం..

తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న అకాల వర్షాలు కారణంగా విద్యుత్ శాఖకు రూ.5 లక్షల మేర ఆస్తినష్టం జరిగినట్లు మండల విద్యుత్ శాఖ ఎఇ పి.రవికుమార్ బుధవారం తెలిపారు. అకాల వర్షాలకు మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో 50 చోట్ల చెట్లు కూలి విద్యుత్ వైర్లపై పడడంతో వైర్లు తెగిపోయినట్లు తెలిపారు. అదేవిధంగా పలు చోట్ల విద్యుత్ స్థంభాలు విరిగిపోగా, మరో 20 స్థంభాలు వరకు పలు ఆక్వా చెరువు గట్లపై ఉన్న స్థంభాలు ఒరిగిపోయాయన్నారు. వీటిని జెసిబి సాయంతో తిరిగి పునరుద్దరించామన్నారు. వర్షం, భీకర గాలులు కారణంగా చెట్లు విద్యుత్ వైర్లపై పడి వైర్లు తెగిపోయి గ్రామాలకు విద్యుత్ సరఫరా అటంకం కలిగిందన్నారు. ఎక్కడైన విద్యుత్ వైర్లు తెగి నేలపై పడినట్లయితే వాటిని పట్టుకోకుండా వెంటనే సెల్.9440812171కు సమాచారం అందిస్తే తమ సిబ్బంది వచ్చి ప్రమాదం జరగకుండా తగిన చర్యలు తీసుకుంటారన్నారు. వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ స్థంభాలు పట్టుకోవడం, తెగినేలపై పడిన వైర్లను ముట్టుకోరాదన్నారు.

సమస్యల పరిష్కారానికే 'జగన్న సురక్ష'

ప్రజాశక్తి - పెదపాడు

ముదినేపల్లిలో ధృవీకరణ పత్రాలు అందజేస్తున్న ఎంఎల్ఎ

అర్హతే ప్రామాణికంగా పరిపాలన అందిస్తున్న ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ ప్రసాద్ అన్నారు. మండలంలోని గుడిపాడులో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నుండి అందించే అన్ని రకాల పథకాల్లో మహిళలకే పెద్ద పీట వేసిన ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమని, అలానే ప్రజల అభ్యున్నతకి, విద్య ప్రాముఖ్యతను గుర్తించి ప్రతీపేద విద్యార్థి ఎలాంటి ఆటంకం లేకుండా చదువుకోవాలనే ఆకాంక్షతో జగనన్న అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, వసతిదీవెన, నాడునేడు వంటి పథకాలతో రాష్ట్ర చరిత్రలో ఏ ప్రభుత్వమూ చేపట్టని విధంగా విద్యా రంగానికి జగనన్న ప్రోత్సాహం అందిస్తున్నారని తెలిపారు. కుల, మత, వర్గ బేధం లేకుండా అర్హతే ప్రామాణికంగా పరిపాలన అందిస్తున్నారన్నారు.

ముదినేపల్లి: ప్రజలు క్షేత్రస్థాయిలో నిత్యం ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని సింగరాయపాలెంలో బుధవారం ఎంపిడిఒ పి.మల్లీశ్వరి ఆధ్వర్యాన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎన్ఆర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సేవలు ఉచితంగా అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఇందులో భాగంగా 11 రకాల సేవలను సత్వరమే అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి గుర్తుగా ఎంఎల్ఎ అధికారులతో కలిసి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ, గంటా సంధ్య, గ్రామ సర్పంచి బోయిన విమలా, చేవూరు సర్పంచి వి.లక్ష్మీ, మండల పార్టీ అధ్యక్షులు ఎం.ఏసుబాబు పాల్గొన్నారు.

పోలవరం: మండలంలోని చేగొండపల్లి గ్రామంలో ఐటిడిఎ పిఒ జీవివి సత్యనారాయణ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా ఎంపిపిల సంఘం అధ్యక్షులు పోలవరం ఎంపిపి సుంకర వెంకటరెడ్డి, ఎంపిడిఒ జి.శ్రీను, తహశీల్దార్ బి.సుమతి, సర్పంచి కటాల రామలక్ష్మి పాల్గొన్నారు. ఎంపిపి మాట్లాడుతూ క్రితం ప్రభుత్వం హయాంలో జన్మభూమి కార్యక్రమంలో వారికి కావలసిన వారికి మాత్రమే పథకాలు చేరేవని కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి జగన్ ప్రతి సామాన్య వ్యక్తికి పథకాలు చేరే విధంగా వాలంటీర్ వ్యవస్థను నెలకొల్పి వారి ద్వారా ప్రతి పథకాన్ని ప్రజలకు చేరే విధంగా చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దాపర్తి మోహన్ రావు, పోలవరం ఎస్ఐ ఎస్ఎస్ పవన్ కుమార్, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి: జగనన్న సురక్ష కార్యక్రమంలో అర్హులైన ప్రతిఒక్కరికీ ధృవీకరణ పత్రాలు అందించడం జరుగుతుందని మండల అధ్యక్షురాలు కోర్స.పొసమ్మ అన్నారు. బుధవారం ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతి పరిధిలో మొత్తం 1405 ఇళ్లకు గాను 1270కు పైగా ఇళ్ళ సర్వేను వాలంటీర్లు పూర్తి చేశారని తెలిపారు. అదే విధంగా వివిధ రకాల సేవలలో భాగంగా దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి 1365 ధృవీకరణ పత్రాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం సచివాలయం పరిధిలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచి చిర్రి, జగదాంబ, జెడ్‌పిటిసి వసంతరావు, సొసైటీ అధ్యక్షులు బోధా.శ్రీనివాస్, టౌన్ ప్రెసిడెంట్ కక్కిరాల.చక్రి, వివిధ శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉంగుటూరు: మండలంలోని రాచూరు, సీతారామపురం పంచాయతీలకు సంబంధించి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాచూరు పంచాయతీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించి సర్టిఫికెట్ల కోసం దరఖాస్తులు చేసుకున్న 670 మందికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాచూరు సర్పంచి దారపురెడ్డి సీత, సర్పంచి బళ్ల రాధ, మండల ప్రత్యేక అధికారి డి.రమణ పాల్గొన్నారు.

వీధి దీపాల సమస్య పరిష్కరించాలి

జంగారెడ్డిగూడెం: పట్టణంలో వీధి దీపాలు, కుక్కల బెడద సమస్యను పరిష్కరించాలని కౌన్సిలర్లు కనుమూరి లావణ్య, పిపిఎన్ చంద్రరావులు కోరారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అధ్యక్షతన పాలకవర్గ సమావేశం మున్సిపల్ కమిషనర్ పి.భవానీ ప్రసాద్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా 28వ వార్డు కౌన్సిలర్ కనుమూరి లావణ్య తన వార్డులో వీధి దీపాలు వెలగకపోవడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వాపోయారు. తన వార్డులో అభివృద్ధి పనులు కూడా నామమాత్రంగా జరిగాయన్నారు. మరో కౌన్సిలర్ పిపిఎన్ చందర్రావు మాట్లాడుతూ పట్టణంలో వీధి కుక్కల బెడద అధికమైందని తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. స్థానిక బుట్టాయగూడెం రోడ్డు నిర్మాణానికి రూ.1.70 కోట్లు కేటాయించడంపై పలువురు కౌన్సిలర్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. పట్టణంలో అనేక చోట్ల రోడ్లు అధ్వానంగా ఉన్నాయని ఒకే రోడ్డుకు రూ.1.70 కోట్లు కేటాయించడానికి బదులు అన్ని వార్డులకు నిధులు కేటాయించాలని పలువురు కౌన్సిలర్లు అభిప్రాయం వ్యక్తం చేశారు.

రీ సర్వేపై అవగాహన

నూజివీడు రూరల్: నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సచివాలయ సర్వేయర్లకు రీసర్వేపై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సర్వే అధికారి లక్ష్మణరావు పేదలకు ఇళ్ల స్థలాల లే అవుట్లు, పట్టణంలోని బైపాస్ విస్తరణ, రోడ్ల విస్తరణ, గ్రామాలలో రీసర్వేలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టిఐఎస్ఒ వరహాల రాజు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

వర్షాలు, వరదలపై ఎంఎల్ఎ సమీక్ష

బుట్టాయగూడెం: వాయుగుండంగా మారిన అల్పపీడనం ప్రభావంతో విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాలపై నియోజకవర్గ పరిస్థితులు, తీసుకోవలసిన చర్యలపై బుధవారం దుద్దుకూరులో ఎంఎల్ఎ తెల్లం బాలరాజు ఫోన్లో సమావేశం నిర్వహించారు. క్యాంపు కార్యాలయం నుంచి రెవిన్యూ, పోలీస్, విపత్తుల శాఖ, వ్యవసాయ, హార్టికల్చర్, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, అర్అండ్‌బి, అర్‌డబ్ల్యూఎస్ శాఖ అధికారులు, అర్‌డిఒ, ఐటిడిఎ పిఒలతో ఫోన్లో పోలవరం ఎంఎల్ఎ సమీక్షించారు. ముఖ్యంగా కొండ వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున రహదారులపై కల్వర్ట వద్ద పికెట్‌లు, హెచ్చరిక బోర్డ్‌లు ఏర్పాటు చేసి ప్రవాహ వేగం అధికంగా ఉన్నప్పుడు ప్రయాణాలు నిలిపివేయాలని, రహదారులపై వృక్షాలు, చెట్లు పడిపోతే ఆర్అండ్‌బి, రెవిన్యూ, పోలీస్ శాఖ సమన్వయంతో వాటిని తొలగించే ఏర్పాట్లు చేయాలని తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, గోదావరి నది కూడా ఉధృతంగా ఉండటంతో వరద పెరిగే సూచనలు ఉన్నందున అందుకనుగుణంగా యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలని, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ వారికి తగు సహకారాలు అందించాలని కోరారు.

అస్తవ్యస్తంగా ఎంఎన్‌పాలెం రోడ్డు

నూజివీడు రూరల్: మర్రిబంధం గ్రామం నుంచి ఎంఎన్ పాలెం వెళ్లే రహదారి అనువుగా లేదని, వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని ప్రజలు అన్నారు. కనీస మరమ్మత్తులు కూడా లేకుండా అధ్వానంగా రోడ్లు ఉన్నాయని, ఇటీవల అధికార పార్టీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఈ రహదారి నిర్మాణం చేపట్టాలంటూ నియోజకవర్గ ప్రజాప్రతినిధికి మొరపెట్టుకున్నారు. ఇదే విషయంలో గతంలో గ్రామ సర్పంచి సచివాలయానికి తాళం వేసి తమ నిరసన తెలిపారు. టెండర్ పిలుస్తున్నాం అంటూ చెప్పటం మినహా అధికారులు నేటికీ తీసుకున్న చర్యలు లేవు. దీనిపై అధికారులు సత్వరమే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

డ్రైడే పాటించాలి

నూజివీడు రూరల్: పట్టణంలోని అమ్మవారి తోట, బంగినపల్లి తోట సచివాలయ పరిధిలో బుధవారం దోమల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా యూనిట్ అధికారి ఎం.యలమ మంద మాట్లాడుతూ ప్రజలు ప్రతి శుక్రవారం డ్రైడేను పాటించాలని ఆయన అన్నారు. మురుగునీరు, మంచినీరు కూడా నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, మహిళలు పాల్గొన్నారు.

TC, Mark list పోయినవి

ఏలూరు జిల్లా, నూజివీడు మండలం, నూజివీడు గ్రామం, అజరయ్యపేట, డో.నెం. 2-180 కాపురస్తులు తాణంకి శ్యాంబాబు, S/o. టి.దావీదు అను మా ఇల్లు 9-11-2008 Short Circuit అయి కాలిపోయినది. మా ఇంటిలో సామాన్లుతో పాటు నా సర్టిఫికెట్స్ కూడా కాలిపోయినవి. కావున నా 10th Class Marklist మరియు 10th Class TC ఇప్పించవలసినదిగా కోరుచున్నాను.

T.SYAM BABU
S/o. T.Daveedu
Azariahpet, Nuzvid, Eluru Dist.,
Andhra Pradesh,
Cell: 6304769830

పాస్‌పోర్టు పోయినది

పశ్చిమగోదావరి జిల్లా, మొగల్తూరు మండలం, కె.పి.పాలెం సౌత్ పంచాయతి పరిధి చామకూరి వారి మెరకు చెందిన ఒడుగు ముత్యాలమ్మ, భర్త: బాలాజీ (లేటు) అను నేను గ్రామం నుండి నరసాపురం వ్యక్తిగత పనుల నిమిత్తం వెళుతుండగా నరసాపురం టౌన్‌లో **R9343750** గల నా పాస్‌పోర్టు పడిపోయినది. ఎవరికైన దొరికిన యెడల ఈక్రింది చిరునామాకు తెలియజేయగలరు.

అడ్రసు: ఒడుగు ముత్యాలమ్మ
భర్త: బాలాజి (లేటు), కె.పి.పాలెం సౌత్
చామకూరివారి మెరక, జానకిరామ్ కాలనీ,
మొగల్తూరు మండలం, ప॥గో॥జిల్లా
సెల్: 8500575313